ChimataMusic.com

# మొక్కజొన్న తోటలో.. ముసిరిన చీకట్లలో..

**చిత్రం: అదృష్టవంతులు (1969)**

**పాడినవారు: P సుశీల**

**గీత రచయిత: కొనకళ్ల వెంకటరత్నం**

**సంగీతం: K V మహదేవన్**

---

**పల్లవి:**

మొక్కజొన్న తోటలో.. ముసిరిన చీకట్లలో..

మంచె కాడ కలుసుకో..

మరువకు మామయ్య.. నువు మరువకు మరువకు మామయ్య!!

మొక్కజొన్న తోటలో.. ముసిరిన చీకట్లలో..

మంచె కాడ కలుసుకో..

మరువకు మామయ్య.. నువు మరువకు మరువకు మామయ్య!!

**చరణం 1:**

చుక్కలన్ని కొండ మీద సోకు చేసుకునే వేళ..

చల్లగాలి తోటకంత చక్కలిగిలి పెట్టు వేళ..

చుక్కలన్ని కొండ మీద సోకు చేసుకునే వేళ..

చల్లగాలి తోటకంత చక్కలిగిలి పెట్టు వేళ..

పొద్దు వాలినంతనే సద్దు మణగనిచ్చిరా..

పొద్దు వాలినంతనే సద్దు మణగనిచ్చిరా..

వేళ దాటి వస్తివా.. వెనక్కి తిరిగి పోతివా..

తంటా మన ఇద్దరికీ తప్పదు మామయ్యా.. తప్పదు తప్పదు మామయ్య!!

మొక్కజొన్న తోటలో.. ముసిరిన చీకట్లలో..

మంచె కాడ కలుసుకో..

మరువకు మామయ్య.. నువు మరువకు మరువకు మామయ్య!!

## చరణం 2:

మొన్న రేతిరి జాతరలో కన్ను గీటినపుడు..

వంగ తోట మలుపు కాడ కొంగు లాగినపుడు..

హా.. ఓ.. హ్మ్మ..

మొన్న రేతిరి జాతరలో కన్ను గీటినపుడు..

వంగ తోట మలుపు కాడ కొంగు లాగినపుడు..

కసిరి తిట్టినానని.. విసిరి కొట్టినానని..

కసిరి తిట్టినానని.. విసిరి కొట్టినానని..

నలుగురిలో చిన్నబోయి నవ్వుల పాలైతివా..

తంటా మన ఇద్దరికీ తప్పదు మామయ్యా.. తప్పదు తప్పదు మామయ్య!!

**మొక్కజొన్న తోటలో.. ముసిరిన చీకట్లలో..**

**మంచె కాడ కలుసుకో..**

**మరువకు మామయ్య.. నువు మరువకు మరువకు మామయ్య!!**

## చరణం 3:

గడ్డిబళ్ళ ఎనాకతల గమ్మత్తుగ నక్కిరా..

ఊర చెరువు రెల్లు పక్క వొంగి వొంగి నడిచిరా..

గడ్డిబళ్ళ ఎనాకతల గమ్మత్తుగ నక్కిరా..
ఊర చెరువు రెల్లు పక్క వొంగి వొంగి నడిచిరా..

అయినవాళ్ళ కళ్ళబడకు.. అల్లరి పాలవుతాము..
అయినవాళ్ళ కళ్ళబడకు.. అల్లరి పాలవుతాము..
గుట్టు బయట పెడితివా.. గోలగాని చేస్తివా..
తంటా మన ఇద్దరికీ తప్పదు మామయ్యా.. తప్పదు తప్పదు మామయ్య!!